## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో శాస్త్రవేత్తలు

తిరుమల తిరుమల శ్రీవారిని ఇస్రో శాస్త్రవేత్తలు దర్శించుకున్నారు. శ్రీవారి పాదాల చెంత ఎస్ఎస్ఎల్వీ నమూనాకు ప్రత్యేక పూజలు జరిపారు. ప్రయోగానికి ముందు రాకెట్ నమూనాను శ్రీవారి పాదాల చెంత ఉంచి పూజలు చేయడం అనవాయితీ. భూమిపై వస్తున్న మార్పుల పరిశీలనకు రోదసిలోకి ఉపగ్రహాన్ని పంపించనున్నారు.


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం16-08-2024 సంపుటి : 06 సంచిక : 328 పేజీలు : 8 వెల : రూ 3-00


# దెబ్బతిన్న ఏపి బ్రాండ్‌ను నిలబెడతాం

అభివృద్ధిని పట్టాలకు ఎక్కిస్తున్నాం
విధ్వంసం అయిన వ్యవస్థలను గాడిన పెడుతున్నాం
అంతర్జాతీయనగరంగా అమరావతి నిర్మాణం
15శాతం వృద్దిరేటు సాధించడమే లక్ష్యం
నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం
ఐదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను ప్రజలకు అందించాం
ఉచిత ఇసుక విధానంతో ప్రజలకు మేలు చేసాం
తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తి లేదు
విజయవాడలో స్వాతంత్ర్య ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్ట్15 : గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయని అన్నారు. మళ్లీ పరిస్థితిని గాడిన పెట్టి, అభివృద్ధిని పట్టాలకు ఎక్కిస్తున్నామని, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతామని సిఎం చంద్రబాబు ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటాం. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టాం. 100 రోజుల ప్రణాళిక టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నాం అని వివరించారు. 1857 కంటే ముందే బ్రిటిష్ దుర్మార్గపు పాలనపై తెలుగు నేల తిరుగుబాటు చేసిందని చరిత్రకారులు చెబుతున్నారు.. ఇది చైతన్యం కలిగిన ప్రాంతం. విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించాం. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించాం. మాకున్న అనుభవం, ప్రజల సహకారంతో కొద్ది కాలంలోనే నిలదొక్కుకున్నాం. 120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచాం. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించాం అని వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిర్దిష్ట నిర్ణయాలతో పాలన సాగించబోతున్నాం. నూతన ఆలోచనలతో 15 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. దేవుడి దయ వల్ల సాగునీటి ప్రాజెక్టులకు జులైలోనే జలకళ వచ్చింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండాయి. సమర్థ నీటి నిర్వహణ ద్వారా అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తాం. రైతు ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం. గత ప్రభుత్వ అసమర్థతతో దెబ్బతిన్న పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తాం. యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు. అందుకే నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. దీంతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తాం. గత ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. గత ప్రభుత్వ ఇసుక దోపిడీపై




సీఐడీ విచారణ జరిపిస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉచిత ఇసుకపై నిర్ణయం తీసుకున్నాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుకను ఆర్డర్ చేసుకునే వెసులుబాటు కల్పించాం. మరింత పకడ్బందీగా దీన్ని అమలు చేస్తాం. ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు. వాళ్లకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, సూపర్ సిక్స్‌తో 6 హామీలు ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేశాం. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్ వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. సహజ వనరుల దోపిడీని బహిర్గతం చేస్తాం. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయిస్తాం. అక్రమార్కులను శిక్షించి తీరుతాం అని చంద్రబాబు తెలిపారు.

# ప్రారంభమైన అన్నా క్యాంటీన్లు



విజయవాడ, ఆగస్టు 15, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిన అన్న క్యాంటీన్‌లు ప్రారంభమయ్యాయి. గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు అక్కడ అందరితో కలిసి భోజనం చేశారు. తొలి విడతగా వంద అన్న క్యాంటీన్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఇవాళ గుడివాడలో తొలి క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. మిగతా 99 రేపటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. గుడివాడలో జరిగిన ప్రారంభోత్సవానికి చంద్రబాబు సతీసమేతంగా వచ్చారు. క్యాంటీన్ ప్రారంభమైన తర్వాత అక్కడకు వచ్చిన వారందరికీ దంపతులు ఇద్దరూ వడ్డించారు. అనంతరం వారందరితో కలిసి అక్కడే భోజనం కూడా చేశారు. మిగత క్యాంటీన్లు శుక్రవారం ఉదయం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రారంభించనున్నారు. శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లు ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి వస్తాయి. 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు ఉండేవి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మూసివేసింది. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లు పునఃప్రారంభిస్తామని ఎన్నికల్లో ఎన్డీయే కూటమి హామీ ఇచ్చింది. ఈ మేరకు ఇవాళ వాటిని పునః ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. అన్నింటినీ ఒకేసారి సెప్టెంబర్‌లో పునః ప్రారంభిచాలని అనుకున్నారు. అయితే కొన్ని భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయినందుకు ఇప్పుడు వంద వరకు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మిగతావి వచ్చే నెలలో ప్రారంభిస్తారు.టిఫిన్ టైంలో ఇడ్లీ చట్నీ లేదా ఏదైనా పొడి, సాంబార్ ఇస్తారు. ఇడ్లీ వద్దనుకుంటే సోమవారం, గురువారం పూరీ, కుర్మా, మంగళవారం, శుక్రవారం ఉప్మా, చట్నీ, బుధవారం, శనివారం పొంగల్, చట్నీ, మిక్చర్ వడ్డిస్తారు. టిఫిన్‌లో మూడు ఇడ్లీ లేదా పూరి, చట్నీ లేదా పొడి 15 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, మిక్చర్ 25 గ్రాములు ఇస్తారు. సోమవారం నుంచి శనివారం వరకు రోజూ మధ్యాహ్నం, రాత్రిపూట ఇక్కడ భోజనం పెడతారు. అన్నంతోపాటు కూర, పప్పు లేదా సాంబారు, పెరుగు, పచ్చడి ఉంటుంది.

## నారా లోకేష్ పాల్గొన్న వేడుకల్లో డ్రోన్ కలకలం.. పోలీసుల అదుపులో యువతి



అమరావతి : ఏపీలోని గుంటూరు జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో డ్రోన్ కలకలంసృష్టించింది. ఏపీ సీఎం కుమారుడు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్న వేడుకల్లో అనుమతి లేకుండా డ్రోన్‌ను వినియోగించిన యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గుంటూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో గురువారం ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో డ్రోన్ సంచరించడాన్ని గమనించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.డ్రోన్‌ను ఎగురవేయడాన్ని సెక్యూరిటీ బ్రీచ్ కింద తీసుకున్న అధికారులు డ్రోన్‌ను ఎగురవేసిన యువతిని గమనించి ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరేడ్‌ను రికార్డు చేసేందుకు డ్రోన్ ఎగురవేసినట్టు యువతి వివరించినా, అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేయడంపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎర్రకోటపై జెండా ఎగరేసిన ప్రధాని మోడీ

ఢిల్లీ: దేశ వ్యాప్తంగా 78వ స్వాతంత్ర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలోని రాజ్ ఘాట్ కు చేరుకొని జాతిపిత మహాత్మా గాంధీకి నివాళు




లర్పించారు. అక్కడి నుంచి ఎర్రకోటకు బయలుదేరారు. జాతీయ జెండాను ప్రధాని ఆవిష్కరించి.. సెల్యూట్ చేశారు. వరుసగా 11వ సారి ప్రధానిగా మోదీ ఎర్రకోట నుంచి జెండా ఎగురవేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పది సార్లు జాతీయ జెండా ఎగుర వేయగా మోడీ 11 సార్లు జెండా ఎగుర వేసి రికార్డు సృష్టించారు. ఎర్రకోటకు ప్రముఖులు తరలివస్తున్నారు.భారత దేశ ప్రజలకు అమెరికా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపింది, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఇలాగానే కొనసాగాలని విదేశాంగ శా మంత్రి ఆంటోని బ్లింకెన్ తెలిపారు. భారత ప్రజలు సంపన్న, వైవిధ్యమైన చరిత్రను గుర్తు చేసుకోవడంతో పాటు ఆగస్టు 15న తాము కూడా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు.

# మాజీ సైనికుల సేవలు ఈ సమాజానికి ఎంతో అవసరం :: ఆవుల విజయభాస్కర రెడ్డి



ఆళ్లగడ్డ :: ( విభారె న్యూస్) :: 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఉదయం ఆళ్లగడ్డ పట్టణంలోని మాజీ సైనికుల కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయవాది,ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం చేసి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ ఎన్నో సుఖాలను సంతోషాలను త్యాగం చేసి దేశ సంక్షేమానికి పాటుపడుతున్న భారత సైనికులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మాజీ సైనికో ఉద్యోగులతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం తనకు సంతోషం కలిగిస్తుందని ఆయన







తెలిపారు.నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన మాజీ సైనికో ఉద్యోగుల సేవలు ఈ సమాజానికి ఎంతో అవసరమని,సమాజ సంక్షేమం కొరకు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇందుకుగాను త్వరలో ఒక కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మాజీ సైనికో ఉద్యోగుల సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షులు దస్తగిరి రెడ్డి మరియు మాజీ సైనికో ఉద్యోగులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్రాంత సైనికుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం :: ఆవుల విజయ భాస్కర రెడ్డి







ఆళ్లగడ్డ :: (విభారె న్యూస్):: ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్రాంత సైనికుల కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు న్యాయవాది, ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్రాంత సైనికుల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసుకున్న నూతన షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సేవలో అలసిపోయిన దేశభక్తులకు ఆరోగ్యము, మానసిక ఉల్లాసము కలిగించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు

## టీటీడీ ఇంజనీరింగ్ లో 55 మందికి షోకాజ్

తిరుమల, ఆగస్టు 15 టీటీడీలో ఇంజినీరింగ్ విభాగంలో కలకలం రేగుతోంది. గతంలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పాలని నోటీసులు పంపించడంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ఉన్నతాధికారులు చెప్పినట్టు చేసిన తమను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. టీటీడీలో గత ప్రభుత్వ హయాంలో ఛైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి శ్రీవాణి ట్రస్ట్‌ను పూర్తి స్థాయిలో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం, పాడు బడిన పురాతన ఆలయాల పునర్నిర్మాణం, శిథిలావస్థలో ఉన్న పాత ఆలయాల నిర్మాణం చేయడం శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్ట్ ( శ్రీవాణి) ముఖ్య ఉద్దేశం. ఈ ట్రస్ట్‌కు భక్తులు ఎవరైనా రూ.10వేలు అంతకంటే ఎక్కువ చెల్లించవచ్చు. ఇలా చెల్లించిన వారికి స్వామి వారి బ్రేక్ దర్శనం రూ.500 తో చేసుకునే అవకాశం కల్పించారు.స్వామి వారి బ్రేక్ దర్శనం కోసం పరితపించే భక్తులు ఈ ట్రస్ట్ ద్వారా రూ.10 చెల్లించి అదనంగా టికెట్ కొనుగోలు చేయడం సులభతరం కావడంతో ఎక్కువ మంది మొగ్గు చూపారు. ఈ ట్రస్ట్ ద్వారా రూ.100కోట్లపైన టీటీడీకి విరాళాలు అందాయి. ఈ ట్రస్ట్ కార్యకలాపాలు అన్నీ అవినీతి అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం అప్పట్లో ఆరోపించింది. నిధులు దారి మళ్లించారు, అవసరం లేని ప్రాంతాల్లో ఆలయ నిర్మాణాలు చేసి అధిక మొత్తంలో డబ్బు వసూలు చేశారు, అనుకూలురకు కాంట్రాక్టర్లకు అధిక శాతం పనులు అప్పగించి కమిషన్లు తీసుకున్నట్లు ఆరోపించారు. ఇంజినీరింగ్ విభాగంలో రివర్స్ టెండర్లు పిలిచి 1500 కోట్ల పనులు చేశారని కూడా విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని అన్నారు. అక్కడితో అంతా ఏమి జరుగుతుందో అని ఎదురు చూడగా మరుసటి రోజు టీటీడీ ఈవో నియామకం... అప్పటి వరకు అదనపు ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని బదిలీ చేశారు. శ్రీవాణి ట్రస్ట్‌ను పక్కన పెట్టి ఇంజినీరింగ్ విభాగం పై దృష్టి పెట్టారు.అంతే కాకుండా టీటీడీలో జరిగిన అవినీతి అక్రమాలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కూటమి ప్రభుత్వం గత పాలకులు చేసిన తప్పిదాలను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో ఇంజినీరింగ్ విభాగం లోని 55 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇది విమర్శల పాలైంది. అసలు చేసింది పాలకులు.. అప్పటి టీటీడీ బోర్డు అయితే తామేం చేశామని నోటీసులు ఇచ్చారని అంటున్నారు ఉద్యోగులు.ప్రభుత్వం నియమించిన టీటీడీ బోర్డు నిర్ణయం మేరకు.. ఉన్నతాధికారుల ఆదేశాలతో సర్వీస్ రూల్స్ ప్రకారం విధులు చేపట్టామంటున్నారు ఉద్యోగులు. ఏదైనా తప్పు జరిగిందా... తాము ఏమైన తప్పు చేశామా అంటూ ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధులను సైతం కలిసారు. వారి నుంచి సానుకూల స్పందన వచ్చినా సంతృప్తికరంగా నిర్ణయం రాలేదని అంటున్నారు. నోటీసులపై ఆగ్రహంగా ఉన్న ఉద్యోగులు ఇంజినీరింగ్ యూనియన్ సమావేశం నిర్వహిస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. అవసరమైతే టీటీడీ, రాష్ట్ర విజిలెన్స్‌పై పోరాటానికి కూడా సిద్ధమవుతామని అంటున్నారు. తప్పు చేసిన వారిని పట్టుకుని శిక్షించాలని సంబంధం లేని తమకు నోటీసులు ఏంటని ప్రశ్నిస్తున్నారు

# అనిల్ ..మాయం..

నెల్లూరు, ఆగస్టు 15, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఎవరికీ దొరకడం లేదు. అస్సలు కనపడటం లేదు. పార్టీ కార్యక్రమాలను కూడా పట్టించుకోవడం లేదు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజకీయాల్లో ఒక పడిలేచిన కెరటంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చిన అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యే అయ్యారు. ఒకటి కాదు రెండు సార్లు ఎమ్మెల్యేగా నెల్లూరు పట్టణ ప్రజలు గెలిపించుకున్నారు. ఇక వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకంగా నీటిపారుదల శాఖ మంత్రి అయయారు. నెల్లూరు జిల్లాలో తనకు తిరుగులేదని భావించిన అనిల్ కుమార్ యాదవ్ ఒక ఊపు ఊపారు. అనిల్ కుమార్ యాదవ్ వైఎస్ జగన్ కు వీరాభిమాని. ఆయన మాటల్లో, చేతల్లో ఎప్పుడూ పంచ్ ల మీద పంచ్ లు ఉండేవి. 2014 ఎన్నికల్లోనూ, 2019 ఎన్నికల్లోనూ అనిల్ కుమార్ యాదవ్ స్పీడ్ చూసిన వారు ఎవరైనా ఆయనకు ఫిదా కావాల్సిందే. ప్రత్యర్థులను విమర్శించడంలో దిట్టగా పేరొందారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ మీద, అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వం మీద నిప్పులు చెలరేగే వారు. అనిల్ అన్నగా అందరికీ సుపరిచితమైన ఆయన వైసీపీ లో ఫైర్ బ్రాండ్ లీడర్ గా గుర్తింపు పొందారు. అయితే అదే సమయంలో తన మొండి వైఖరి అనుకోండి... కలుపుకోలేని మనస్తత్వం అనుకోండి నెల్లూరు జిల్లాలో కీలక నేతలకు దూరమయ్యారు. సొంత పార్టీ నేతలకే మింగుడు పడని అనిల్ కుమార్ యాదవ్ ను దెబ్బతీసేందుకు కాచుక్కూర్చుని ఉండేలా శత్రువర్గాన్ని బాగానే తయారు చేసుకున్నారు. అదే ఆయనకు 2024 ఎన్నికల్లో రాజకీయంగా ఇబ్బందికరంగా మారింది. చివరకు నెల్లూరు పట్టణ వైసీపీ టిక్కెట్ ను ఆయన దూరం చేసుకోవాల్సి వచ్చింది. ఆయనకు చివరకు నెల్లూరు టిక్కెట్ లేకుండా పోయింది. ఆయనను నెల్లూరు నుంచి వైఎస్ జగన్ పల్నాడు జిల్లాకు బదిలీ చేయాల్సి వచ్చింది. 2024 ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంటు టిక్కెట్ ఇచ్చారు. ఇక ఇష్టం లేకపోయినా తలూపి.. వేరే దారిలేక అనిల్ కుమార్ యాదవ్ పోటీకి దిగారు. నరసారావుపేటలో కూడా అదే దూకుడు ప్రదర్శించారు. తీరా పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత ఆయన అడ్రస్ లేకుండా పోయింది. పల్నాడు జిల్లాలో జరుగుతున్న ఘర్షణలు, హత్యలపై కూడా ఆయన స్పందన కరువైంది. ఇక నెల్లూరు జిల్లాలో కూడా అనిల్ కుమార్ యాదవ్ పూర్తిగా పట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఆయన కొన్నాళ్లు రాజకీయాలకు విరామం ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఎక్కువగా చెన్నైలోనే ఉంటున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మళ్లీ నెల్లూరు జిల్లా నుంచే రాజకీయాలు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలియవచ్చింది. కొంత గ్యాప్ ఇచ్చిన తిరిగి నెల్లూరు పట్టణ నియోజకవర్గంలో మళ్లీ రాజకీయం మొదలుపెట్టాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. అనిల్ ఎక్కడ అంటూ వైసీపీ కార్యకర్తలే అడుగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.



# పీకల్లోతు కష్టాల్లో ద్వారంపూడి...

కాకినాడ, ఆగస్టు 15, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి.. ఈ పేరు చెబితే ఠక్కున కాకినాడ పేరు గుర్తుకు వస్తుంది. ఓ రకంగా ఆ నగరాన్ని ఆయన అడ్డాగా మార్చుకున్నారు. వైసీపీలో కీలక నేతగా వ్యవహరిస్తూ.. పలు వ్యాపారాలు చేశారు. అయితే.. ద్వారంపూడి చేసిన వ్యాపారాలు ఇల్లీగల్ అనే వార్తలు గుప్పుమనటమే కాదు.. చాలా చోట్లా కేసులు కూడా నమోదు అయ్యాయి. నాడు ప్రభుత్వం అండతో తప్పించుకున్న ద్వారంపూడికి.. ప్రస్తుతం అన్ని ద్వారాలు మూసిపోయే పరిస్థితి నెలకొంది. వరుసగా కేసులు నమోదు, వివాదాలు, ఆరోపణలు నేపథ్యంలో సదరు నేత ఉక్కిరిబిక్కిరి అవుతున్నారంటూ ప్రచారం సాగుతోంది.ఇటీవల కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై కేసు నమోదైంది. ?మున్సిపల్ అధికారుల విధులను ఆయన అడ్డుకున్నారని కాకినాడ రెండో పట్టణ ఖూలో కేసు నమోదు చేశారు. ?రాజ్యలక్ష్మినగర్‌లో అక్రమ నిర్మాణం కూల్చుతుండగా ద్వారంపూడి అడ్డుకున్నారని కేసులో పేర్కొన్నారు. ?ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డితో పాటు మరో 24 మందిపైనా కేసు నమోదు చేశారు. మాజీ కార్పొరేటర్ సూరిబాబు అక్రమ నిర్మాణాలను తొలగించారు. ?కూల్చివేత సమయంలో అధికారులతో ద్వారంపూడి ఘర్షణకు దిగారు. గతంలో అన్నీ తానై వ్యవహరించిన నేత.. ఇలాంటి ఎన్నో కేసుల్లో నిందితుడిగా చేరపోవటంతో ద్వారంపూడి అనుచరులు కూడా ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం.మరోవైపు.. రేషన్ బియ్యం స్కామ్‌ను ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ స్కామ్‌లో కాకినాడ సిటీ వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడికి ఉచ్చు బిగుస్తోంది. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడలో మకాం వేసి.. వరుసగా తనిఖీలు నిర్వహించారు. సిటీతో పాటు పోర్టులో స్వయంగా మంత్రి నాదెండ్ల తనిఖీలు చేశారు. కాకినాడ పోర్టులో అశోక్ ఇంటర్నేషనల్, హెచ్ వన్ గోడౌన్లలో భారీగా రేషన్ బియ్యం గుర్తించారు. ఆ బియ్యాన్ని ఆఫ్రికాకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం అందుకుని అధికారులు.. రెండు గోడౌన్లు సీజ్ చేశారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అంతా.. ద్వారంపూడి ఫ్యామిలీ కనుసన్నల్లో జరిగిందటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయిజకాకినాడ పోర్టును ద్వారంపూడి.. తన అక్రమాలకు అడ్డాగా మార్చుకున్నాడని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ద్వారంపూడి అరాచకాలు చూసి తానే ఆశ్చర్యపోయానని చెప్పుకొచ్చారు. తనిఖీలు పూర్తి అయ్యేంత వరకూ పోర్టు నుంచి బియ్యం రవాణాను నిలిపివేశారు. రాష్ట్రంలో పేదల పొట్ట కొట్టి అదే రేషన్ బియ్యాన్ని ఆఫ్రికన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారని మండిపడ్డారు. పౌరసరఫరాల శాఖ సంబంధించి శాఖపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని మంత్రి అన్నారు. పూర్తిస్థాయి పరిశీలన జరిపాక.. సీఐడీతో విచారణ కూడా జరిపిస్తామని నాదెండ్ల స్పష్టం చేశారు.వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి.. ఓ దళిత



మహిళతో అక్రమ సంబంధంలో ఉన్నారని.. జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ షాకింగ్ కామెంట్స్ చేశారు. దళిత మహిళకు పుట్టిన బిడ్డను.. ద్వారంపూడి ఒళ్లో కూర్చోపెట్టుకుని తలనీలాలు కూడా తీయించారని ఆరోపించారు. తనకు గుర్తింపు కావాలని ఆమె ప్రశ్నించడంతో వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఇంటి బయట 28 కెమెరాలు పెట్టి.. కారులో సైతం ట్రాకింగ్ డివైజ్‌లు పెట్టారని చెబుతున్నారు. ఇది రాజకీయం అంశం లాగా కాకుండా.. ఓ మహిళకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడుతున్నామన్నారు బొలిశెట్టి. జనసేన ఆమెకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ద్వారంపూడి పతనాన్ని ఆయనే రాసుకున్నారని రాజకీయనిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేయటంతో పాటు కొన్ని సందర్భాల్లో జనసైనికులపైనా దాడులు చేయించారనే వార్తలు వినిపించాయి. అంతేకాదు.. ఓ అడుగు ముందుకేసిన మాజీ ఎమ్మెల్యే.. పిఠాపురంలో పవన్ కల్యాణ్‌ను ఓడించి తీరుతామని చాలెంజ్ చేశారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఎక్కడ నుంచి పోటీ చేయాలో నిర్ణయం తీసుకునే అధికారం పవన్ కల్యాణ్‌కు లేదని విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే చంద్రబాబు టిక్ పెట్టాలని.. ఎంపీగా పోటీ చేయాలంటే అమిత్ షా టిక్ పెట్టాలని ఎద్దేవా చేశారు. ఓ పార్టీకి అధ్యక్షుడిగా ఉండి..పవన్ కళ్యాణ్‌కి ఈ కర్మ ఏంటని ప్రశ్నించారు. అంతేకాదు.. ఏపీ ప్రజలు రెడ్లనే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా గెలిపించాలని అనుకుంటున్నారంటూ ద్వారంపూడి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సంచలనంగా మారాయి.మొదటి నుంచి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తీరుపై పవన్‌కల్యాణ్ గుర్రుగానే ఉన్నారు. ఇలాంటి నేతల వల్లే రాజకీయాలు భ్రష్టుపడుతున్నాయని విమర్శించారు.

గత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పవన్.. ద్వారంపూడిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఆయన చేస్తున్న ఇల్లీగల్ వ్యాపారాలు చేస్తున్నారని.. ఆయన ఆటలు సాగనివ్వమంటూ హెచ్చరించారు. ద్వారంపూడి అధహ్ పాతాళానికి తొక్కేస్తానని.. లేకుండా పేరు మార్చుకుంటానంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు పవన్‌వైసీపీ అధికారంలో ఉండగా ద్వారంపూడి చాలా అంశాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వం పేదలకు అందిస్తున్న బియ్యాన్ని సముద్ర మార్గం గుండా ఆఫ్రికన్ దేశాలకు ఎక్స్‌పోర్టు చేస్తూ కోట్లు గడిస్తున్నారని అప్పట్లో ప్రతిపక్షాలు విమర్శించారు. అధికారంతో పాటు అంగబలం ఉన్న చంద్రశేఖర్‌రెడ్డి.. గత ప్రభుత్వ హయాంలో తనపై ఎలాంటి కేసులూ లేకుండా జాగ్రత్త పడ్డారు. ఇప్పుడు సీన్ మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. వస్తున్న ఆరోపణలు, నమోదవుతున్న కేసులతో సదరు నేత ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నారట. పోనీ.. అధిష్టానం నుంచి తనకు ఏదైనా సహాయం అందుతుందని ఆశించినా.. ద్వారంపూడి విషయంలో జగన్ అంటీముట్టనట్లుగా ఉంటున్నారని ఆ పార్టీ నేతలే చెప్పుకుంటున్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఆరోపణలు ఎదుర్కొనే అవకాశాలు లేకపోలేదని రాజకీయవర్గాలు చర్చించుకుంటున్నాయి.

## బద్వేల్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా

బద్వేలు ఆగస్టు 1578 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధా ప్రభుత్వ ఆసుపత్రి నందు,బద్వేల్ మున్సిపాలిటీ శ్రీ నాగభూషణం కళాశాల నందు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చింది అని తెలిపారు. ఈ రోజు మన దేశం ప్రపంచం లోని ఒక బలమైన 5 వ ఆర్థిక దేశంగా అవతరించి అభివృద్ధి వైపుగా దూసుకెళ్తోంది. ఈ రోజు మన దేశం అన్ని రంగాలలో ఇతర దేశాలకు ఆదర్శంగా ఉంది అని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకుని దేశ అభివృద్ధి కి పాటుపడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ సాయి ,గోపాల్ స్వామి, అందరూ కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు,అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.×

## కె వి ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు

పరవాడ ,పరవాడ మండలం తానాం గ్రామ పంచాయతీ సర్పంచ్ కన్నూరి దేవి వెంకటరమణ జన్మదిన వేడుకలు గురువారం తానాం గ్రామంలో గల ఆయన స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగాయి.దీంట్లో భాగంగా పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనకు పుష్ప గుచ్చము అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచారు . అనంతరం చిత్రపటం మరియు దుస్సాలవాతో కె. వి. ఆర్ ను ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కన్నూరి వెంకటరమణ అందరివాడుగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లాలం కృష్ణారావు, కార్యదర్శి పి. ఎస్.నాయుడు, గౌరవ అధ్యక్షులు పరవాడ జగదీశ్వరరావు, కసిరెడ్డి రాజు, పి.అక్కు నాయుడు, బి.శరన్ కుమార్, ద్వారపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

## ఏపీ నిట్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

తాడేపల్లిగూడెం.స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్కే శాస్త్రి సూచించారు. నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో ప్రాంగణంలోని పరిపాలనా భవనం వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి శాస్త్రి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తెల్లదొరలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తితో యువత నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశ ప్రగతి రథసారధులు విద్యార్థులేనని, వినూత్నఆలోచనలు చేస్తూ కొత్త కొత్త ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టాలని చెప్పారు. ఈ విద్యాలయం ఓ అవకాశాల గని అని, అందులోని విజ్ఞానాన్ని తవ్వి తీసుకున్న వారి జీవితం బంగారుమయం అవుతుందని వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ముందుగా శాస్త్రి జాతీయ జెండాను అవిష్కరించి సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ కురుమయ్య, డాక్టర్ వీరేష్ కుమార్, ఆచార్యులు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్, డాక్టర్ తపస్, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ కృష్ణ మూర్తి, డాక్టర్ తలారి రేష్మా, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు నేనున్నాను

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,అగ్ని ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయిన నీలిమకు ఎమ్మెల్యే భరోసా.. అగ్ని ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న నీలిమకు అధైర్య పడొద్దు నేనున్నానంటూ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. రాజీవ్ గృహకల్పనందు అగ్ని ప్రమాదానికి గురై తల్లిదండ్రులను కోల్పోయి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి దగ్గరకు బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి మొదటి నెల జీతంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదంలో తల్లిదండ్రులు కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ చిన్నారికి నేనున్నానని భరోసా ఇచ్చేందుకే తన భార్య కుమారుడితో కలిసి వెళ్లి సాయం అందించామని ప్రతి ఒక్కరూ ఇదేవిధంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి మానసికంగా ఆర్థికంగా చేయూతనివ్వాలని సూచించారు.

## వైకాపా కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తాడేపల్లి.వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి ప్రతిపక్ష నేత లేళ్ల అప్పిరెడ్డి, ఎంపీ వై వి సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, విడదల రజని, కారుమూరి నాగేశ్వరరావు, మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## అంబేద్కర్ భవన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కమాన్ పూర్,రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని లోని అంబేద్కర్ భవన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో , గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, స్థలం లో,ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నా తరి రాయ మల్లు తోపాటు, ట్రస్ట్ లీగల్ అడ్వైజర్ గొర్రె రమేష్, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ బొంకూరి మధు, ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ పెగడపల్లి నారాయణ, మంథని మండల కన్వీనర్ కాసిపేట పోచం తోపాటు పలువురు పాల్గొన్నారు,

## బద్వేల్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధా

బద్వేలు ,78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డా.దాసరి సుధా ప్రభుత్వ ఆసుపత్రి నందు,బద్వేల్ మున్సిపాలిటీ శ్రీ నాగభూషణం కళాశాల నందు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చింది అని తెలిపారు. ఈ రోజు మన దేశం ప్రపంచం లోని ఒక బలమైన 5 వ ఆర్థిక దేశంగా అవతరించి అభివృద్ధి వైపుగా దూసుకెళ్తోంది. ఈ రోజు మన దేశం అన్ని రంగాలలో ఇతర దేశాలకు ఆదర్శంగా ఉంది అని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకుని దేశ అభివృద్ధి కి పాటుపడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ సాయి ,గోపాల్ స్వామి, అందరూ కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు,అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ కార్యాలయాల్లో రెపలపలాడిన జాతీయ పతాకం....






ఆళ్లగడ ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :–ఆళ్లగడ్డ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ ఎస్ చిరంజీవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 సంవత్సరాల క్రితం ఇదే రోజున బ్రిటిష్ దాస్య శ్రుంకలాల నుండి విముక్తి స్వేచ్ఛావాయులను పీల్చుకోవడం జరిగిందన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, ఎంపీడీవో మహబూబ్ ఖాన్ అలాగే సబ్ ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరీ అధికారి..., మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి కమిషనర్ రమేష్ బాబు, ఐసిడిఎస్ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి తేజేశ్వరి త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

## శ్రీవారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుమల, 2024 ఆగస్టు 14 శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు బుధవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ముందుగా సాయంత్రం సేనాధిపతివారిని ఆలయ మాడవీధుల గుండా ఊరేగింపుగా వసంతమండపానికి వేంచేపు చేశారు. అనంతరం మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలో ఆగస్టు 15 నుంచి 17వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణ కారణంగా బుధవారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ట్రాలీ మీద పడి రైతు మృతి

అనంతపురం అనంతపురం జిల్లా, గుత్తి మండలంలో విషాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో ట్రాక్టర్ ట్రాలీ ప్రమాదవశాత్తు మీద పడి సుంకన్న అనే రైతు మృతి చెందాడు. ఉదయమే పంట పొలం వద్ద గడ్డి తీసుకోవడానికి ట్రాక్టర్ ట్రాలీ తో వెళ్ళాడు. అయితే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీ కిందకు రాకుండా హైడ్రాలిక్ స్టక్ అయింది. దీంతో ట్రాలీ కింద కూర్చున్న హైడ్రాలిక్ మిషన్ ను మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా ట్రాక్టర్ ట్రాలీ రైతు సుంకన్న మీద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా... అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రుధీర నివాళి అర్పించిన చిత్ర కళాకారుడు

నంద్యాల నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు చింతల పల్లి కోటేష్ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తన రక్తంతో ఏ3 డ్రాయింగ్ షీట్ పై 240 మంది సమరయోధుల పొట్రాయిట్ చిత్రాలను ఐదు గంటల సమయంలో వేసి సమర యోధులకు చిత్రాన్ని వాళ్లు అర్పించారు.ఎందరో వీరుల త్యాగ ఫలమే నేటి స్వతంత్ర ఫలమని,దేశం కోసం బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాడి అమరులైన వీరులు,వీరమాతలు ఎందరో ఉన్నారన్నారు. ఈ చిత్రంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోరాట యోధులను భరతమాత చూస్తున్నట్లు చిత్రం వేశానని అన్నారు. ఈ చిత్రం సమరయోధులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా జరిగిన 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్.....



విభారే న్యూస్కర్నూలు, ఆగస్ట్ 15:- స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకా విష్కరణ గావించారు.అనంతరం మంత్రి వర్యులు టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ లతో కలిసి కవాతు వాహనం నుండి సాయుధ దళ పరిశీలన చేశారు..ఏ ఆర్, సివిల్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, హోమ్ గార్డ్స్, ఫైర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి వర్యులు టి.జి.భరత్ గారు సందేశాన్ని చదివి వినిపించారు.అనంతరం ప్రభుత్వానికి మెరుగైన సేవలదించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మంత్రి వర్యులు అందచేశారు.వేడుకల్లో ఎమ్మెల్సీ మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలు, విద్యార్థులు, ప్రజలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వీరారెడ్డిపల్లె మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

### శ్యామల చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం.. 75 మంది యువకులు రక్తదానం







ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :- స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు పిలువుమేరకు 75 మంది రక్తదానం చేశారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు పిలుపుమేరకు శిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో 40 మంది, శ్యామల మల్టీ హాస్పిటల్లో 20 మంది నంద్యాల బ్లడ్ బ్యాంక్ కార్యాలయంలో 15 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్యామల హాస్పిటల్ అధినేత సంజీవ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మరియు గర్భిణీ స్త్రీల రక్తం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే సమాజసేవంటే గోగిశెట్టి నరసింహారావు ముందుంటారన్నారు. స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 300 మంది చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు అందజేసినట్లు శ్యామల హాస్పిటల్ అధినేత సంజీవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల శిరివెళ్ల వీరారెడ్డి పల్లె, కోటపాడు, యాళ్ళూరు, హరివరం ,రుద్రవరం గ్రామాల నుంచి జిఎన్ఆర్ యువదళం, యువసేన అభిమానులు తెలుగుదేశం నాయకులు స్వాతంత్ర సమరయోధులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన పవన్ కళ్యాణ్

కాకినాడ స్వాతంత్ర్య వేడుకల్లో తొలిసారి పవన్ కళ్యాణ్ యాంకర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కాకినాడ జిల్లా పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ తొలిసారిగా అధికారికం గా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.కాకినాడ జిల్లాకు సంబంధించి ఆయన ఒకరే మంత్రి. దీంతో కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలను వివరిస్తూ ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి సేవా పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన ,సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ షామ్ మోహన్ సగిలి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరయ్యారు

## ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు మూసివేత

అమరావతి ప్రకాశం బ్యారేజ్ లోని అన్ని గేట్లను మూసివేసారు. కృష్ణానది దిగువన బుధవారం వరద ప్రవాహం బాగా తగ్గింది. గురువారం ఉదయం 9:30కు బ్యారేజ్ గేట్లను అధికారులు మూసివేశారు. ఉదయం 9 గంటలకు 65 గేట్లు మూసి ఉండగా, మిగతా ఐదు గేట్లను ఒక అడుగు మేర ఎత్తారు. స్వల్పంగా వచ్చే వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. అరగంట వ్యవధిలోనే వరద ప్రవాహం మరింత తగ్గింది. దీంతో బ్యారేజ్ మొత్తం అన్ని గేట్లను మూసివేసినట్లు అధికారులు తెలిపారు.

## వైకాపా కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తాడేపల్లి.వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. జాతీయ జెండాను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి ప్రతిపక్ష నేత లేళ్ల అప్పిరెడ్డి, ఎంపీ వై వి సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అంబటి రాంబాబు, విడదల రజని, కారుమూరి నాగేశ్వరరావు, మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు మల్లాది విష్ణు, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

## చెరువులో మునిగి చిన్నారి మృతి

గన్నవరం ఉంగుటూరు మండలం ఆత్కూర్ గ్రామంలో విషాదం నెలకొంది. నాలుగవ తరగతి చువుతున్న అక్కినేని మానస అనే విద్యార్థిని ఆడుకుంటూ ఇంటి ఎదురుగా ఉన్న కోనేరు చెరువు లో ప్రమాదపు శాత్తు పడి మృతి చెందింది. గురువారం నిన్న సాయంత్రం స్కూల్ నుండి వచ్చిన మానస అడుకుంటానికి అని బయటకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దాంతో తల్లిదండ్రులు ఆత్కూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. రాత్రీ అంత వెతికినా మానస ఆచూకీ లభించలేదు. ఉదయం ఇంటి ఎదురుగా ఉన్న కోనేరు చెరువులో మృత దేహం తేలి ఉండటం తో శోకసంద్రంలో కుటుంబ సభ్యులుమునిగిపోయారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేసారు.

## బందరు టీడీపీ కార్యాలయంలో జెండా వందనం

మచిలీపట్నంమచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గనులు, భూగర్భవనరులు మరియు అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఎగుర వేసి రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జనసేన నాయకులు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సేవలు అమోఘం..టంగుటూరి సీనయ్య

ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :- బనగానపల్లె పట్టణం లోని కాలేజ్ గ్రౌండ్ లోఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త దొనపాటి యాగంటి రెడ్డి,టంగుటూరి సీనయ్య,ముల నాగేశ్వర్ రెడ్డి (లాయర్ బాబు) ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకుంటుడటం తో స్థానికంగా ఉన్న కొందరు యువకులు గత మూడు సంవత్సరాల క్రితం ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు పది దఫాలుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 600 మంది నుండి రక్తం సేకరించి పలు బ్లడ్ బ్యాంక్ లకు అందించి అనేక మంది ప్రాణాలు కాపాడరని పేర్కొన్నారు. ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతి నిధి షాషావలి మాట్లాడుతూ ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు ఉత్సాహం గా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని ఈ బ్లడ్





క్యాంప్ లో సహారా ముస్లిమ్స్ మైనారిటీ వెల్ఫేర్ సభ్యుల మరియు క్యాంపు ఎప్పుడు ఏర్పాటు చేసిన సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాషావలి,దాదాపీర్,అత్తార్ ఆరిఫ్,మస్తాన్ వలి,రామక్రిష్ణ,నగేష్,బీడీ సాధక్, డాక్యుమెంట్ రైటర్ రామక్రిష్ణ,అశోక్, ఉదయ్,సాయిరాం,ఆళ్లగడ్డ బ్లడ్ డోనార్స్ టీం ప్రతినిధి మహమ్మద్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190